06ATP27_06ATP27.qxd 20-12-2022 PM 09:51 Page 1



## కందిపంటలో పంటకోత ప్రయోగాలు


కందిలో పంటకోత ప్రయోగాలు చేస్తున్నన అధికారులు

**బత్తలపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజనులో రైతులు సాగుచేసిన కంది పంటలో అధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. మంగళవారం మండలం లోని అనంతసాగరం గ్రామంలో సర్వే నెంబర్ 444/1లో లక్ష్మిదేవికి చెందిన పొలంలో 10ఇంటు10 నిష్పత్తిలో పంట కోత ప్రయోగాలు నిర్వహించినట్లు ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మినరసింహశర్మ తెలిపారు. ఈ పంటకోత ప్రయోగాలలో ఏఓ ఓబిరెడ్డి, విఎస్ఏ లావణ్య, లత, ఏఈఓ వీరాంజనేయులు, ఎస్‌బిఐ ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

## వినియోగధారులు ప్రతి విషయంలోనూ అవగాహనతో వుండాలి


డీలర్లతో సమావేశమైన తహాశీల్దార్

**బత్తలపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** ఎటువంటి మోసాలకు గురికాకుండా వినియోగధారులు ప్రతి విషయంలోనూ అవగాహనతో వుండడం ముఖ్యమని తహాశీల్దార్ యుగేశ్వరిదేవి అన్నారు. మంగళవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో జాతీయ వినేయోగధారుల దినం 2022పై రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగధారుని హక్కులకు ఎవ్వరూ భంగం కలిగించవద్దన్నారు. వినియగధారుడు కోరిన మీదట ఎటువంటి విషయాలైనా తెలియజెప్పాలన్నారు. మోసాలకు గురికాకుండా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అడిగి, పరిశీలించిన మీదటనే కొనుగోలు చేసుకునేలా అవగాన కల్పించాలన్నారు. వినియోగధారుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చాయన్నారు. ఈ జాతీయ విఇయోగధారుల దినోత్సవాన్ని ఈ నెల 18 నుండి 24వరకు నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు. డిసెంబర్ 24న జాతీయ వినియోగధారుల దినోత్సవం నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమలో సిఎస్‌డిటి శారద, డీలర్లు గుర్రం నరసింహారెడ్డి, వెంకటేశు, ఆదెప్ప, ప్రతాప్‌రెడ్డి, నాగప్ప, కాటమయ్య, సంగాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## పర్యవరణాన్ని పరిరక్షిస్తూ క్వారీని నిర్వహించుకోవాలి


క్వారీ ఏర్పాటుకు ప్రజలతో చర్చిస్తున్న సబ్ కలెక్టర్

**అగళి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** పర్యవరణాన్ని పరిరక్షిస్తూ క్వారీని నిర్వహించుకోవాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఇలాంటి వాటిని జరుపుకోవాలని సబ్ కలెక్టర్ కార్తిక్ అన్నారు. ఉల్లెకెర పంచాయితీ పరిధిలోని జయప్ప అనే రైతు పొలంలో క్వారీ నిర్వహణకు గత ఐదేళ్ల క్రితం దరఖాస్తు చేసుకోగా ఇప్పుడు దానికి అనుమతి వచ్చింది కానీ క్వారీ అనంతరం వచ్చే సాధక బాధలు, ప్రజలకు వచ్చే ఇబ్బందులు బహిరంగ వేదిక ద్వారా సబ్ కలెక్టర్ ప్రజలతో అభిప్రాయాన్ని సేకరించారు. పర్యవరణాన్ని పరిరక్షిస్తూ ఎలాంటి దుమ్ము, ధూళి ప్రజలకు లేకుండా పంచాయితీకి గ్రమానికి సౌకర్యాలను కల్పిస్తూ క్వారీని నిర్వహించుకోవడానికి వెసులుబాటు ఉంది. ప్రజల అభిప్రాయం మేరకే క్వారీ తవ్వకాల గురించి నిర్ణయాలను అధికారులు తీసుకుంటున్నారు. స్థానికంగా ఉండే పేద కూలీలకు ఉపాధి కల్పించడం, మొక్కలను నాటడం, ప్రజలకు తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ లాంటివి ఏర్పాటు చేయడం క్వారీ నిర్వహకులు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు జీలాని డిప్యూటీ తహాశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ గుర్రన్న, సర్పంచు రామకృష్ణప్ప, పంచాయితీ కార్యర్శి ఫణిరాజ్, విఆర్‌ఓలు లావణ్య, నరసింహామూర్తి, మంజుళ, దొడ్డయ్య, మధూడి నరసింహామూర్తి, నాగరాజు, రాజకుమారి, వరలక్ష్మి, గ్రామస్తులు ఉన్నారు.

## వినియోగంలోకి వచ్చిన మినరల్ కోల్డ్ వాటర్ ప్లాంట్

### -పెన్నహోబిళ క్షేత్రంలో తీరుతున్న భక్తుల దాహం


పెన్నహోబిళంలో వినియోగంలోకి తెచ్చిన మినరల్ కోల్డ్ వాటర్ ప్లాంట్

**ఉరవకొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మండల పరధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహాస్వామి ఆలయ ప్రాంగంణంలోని మినరల్ కోల్డ్ వాటర్ ప్లాంట్ ఎట్టకేలకు వినియోగంలోకి వచ్చింది. దాతలు లక్షలాది రూపాయల వెచ్చించి ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను నిరుపయోగంగా వదిలేశారని ఈ నెల 19వ తేదీన 'వార్త'లో 'పెన్నహోబిళంలో నిరుపయోగంగా మినరల్ వాటర్ ప్లాంట్..!' అన్న శీర్షికన ప్రత్యేక కదనం వెలువడటంతో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ స్పందించారు. ఆఘమేఘాలపై ప్లాంట్‌కు నీటి సరఫరాను పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురావడంతో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు దాహాన్ని తీర్చుకొంటున్నారు. మూన్నాళ్ల ముచ్చటగా ప్లాంట్‌ను నడిపి ఆ తరువాత మూసేయకుండా నిత్యం శుద్ధ చల్లటి నీటిని అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## ఉరవకొండలో జగనన్న క్రీడా సంబరం మండలస్థాయి క్రీడాపోటీలు

### -ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా మండల స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పుట్టినరోజును పురస్కరించుకొని పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, సర్పంచ్ యం.లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనతోనే రాష్ట్ర సుభిక్షం

### - మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** చంద్రబాబుపాలనతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధజలోని గౌడనహళ్లి గ్రామంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టిడిపి శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగారు. అడుగడుగున మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజలు ఆయన ఎదుట వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ చేసిన అరాచకాలను వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. వైసీపీ నేతృత్వంలో దోపిడి రాజ్యాం-దొంగ ప్రభుత్వం పరిపాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. గత తేదేపా హయాంలో గ్రామీణ ప్రాంతాలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. నేడు రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పాతర వేశారని పెంచిన ధరలు, నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధర లేక రైతులతో పాటు మధ్య తరగతి కుటుంబాలు చిన్నాభిన్నమయినట్లు తెలిపారు. గతంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో అమలు చేసిన 28 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేశాడన్నారు. ప్రత్యేక నిధులు సబ్సిడిలు సైతం కనుమరుగు అయ్యాయన్నారు. సబ్‌ప్లాన్ నిధులు మాయం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, కార్యదర్శి రంగేగౌడ్, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, సీనియర్ నాయకులు రవీంద్రారెడ్డి, మల్లికార్జున, కృష్ణమూర్తి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మురళీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం


మొక్కలు నాటుతున్న దృశ్యం

**రొద్దం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ జగనన్న పుట్టి రోజులు వేడుకల్లో భాగంగా మంగళవారం రొద్దం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి చంద్రశేఖర్, బి. నారాయణరెడ్డి ల ఆధ్వర్యంలో మొక్కలు నాటి నీరు పోసారు. సీయం జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ నాగిరెడ్డి, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, ఈవోఆర్డీ కేశవరెడ్డి, ఏఓ నబిసాబ్, వెలుగు ఏపియం విశ్వనాథ్, నజీర్, వెలుగు అనిమేటర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి

### సచివాలయాన్ని ముట్టడించిన వ్యవసాయ కార్మిక సంఘం, రైతులు


సచివాలయాన్ని ముట్టడించిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

**రొద్దం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని కోరిగి, కొంబాలపల్లి గ్రామాలకు చెందిన భూములను నిరుపేద వ్యవసాయ కూలీ రైతులు గత 20 సంత్సరాల నుండి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని స్పందన కార్యక్రమంలో జిల్లా సబ్ కలెక్టర్‌కు అర్జీ ఇవ్వగా క్షేత్ర స్థాయిలో పరిశీలన, విచారణ కోసం మండల తహాశీల్దార్, రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. అయితే రెవిన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయకుండా రెవిన్యూ రికార్డులలో వాస్తవ పరిస్థితులను కప్పి పుచ్చి భూ పంపిణీ చేపట్టడానికి సర్వే నెంబర్ 666 నుంచి 669 నెంబర్ వరకు ఎటువంటి భూమి లేదని రాత పూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చారు. ఇందుకు నిరసనగా మంగళవారం భూములను సాగు చేసుకున్న సాగుదారులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కలిసి పెద్ద ఎత్తున గ్రామ సచివాలయాన్ని ముట్టడించి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ పేద ప్రజలను మోసం చేయాలని ప్రయత్నం చేశారన్నారు. రాత పూర్వక నివేదిక ఆధారంగా రెవిన్యూ రికార్డులను సర్వే నెంబర్లు పరిశీలించగా అనేక విషయాలు ప్రధానంగా రెవిన్యూ సిబ్బంది మోసాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. తద్వారా పేదలతో పాటు రెవినన్యూ ఉన్నతాధికారులను తప్పుడు సమాచారం ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. ఈ విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి స్థానిక రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్థానిక రెవిన్యూ అధికారుల మోసాలపై ఫిర్యాదు చేయబోతున్నామన్నారు. రాబోయే కాలంలో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు భవిష్యత్తు కార్యాచరణగా పేద వ్యవసాయ సాగుదారులకు భూ పంపిణీలో న్యాయం జరిగే అంత వరకు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు వెంకటరాముడు, వ్యవసాయ సాగుదారులు నరసింహులు, కిష్టప్ప, నారాయణలతోపాటు 50 మంది పాల్గొన్నారు.

## కెంకెరలో టిడిపి గ్రామ కమిటి ఎంపిక


టిడిపి గ్రామ కమిటి ఎంపిక చేస్తున్న దృశ్యం

**అమరాపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కెంకర గ్రామం నందు ఎస్సీ సెల్ నియోకవర్గ అధ్యక్షులు జయకుమార్, పంచాయతీ అధ్యక్షులు తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి లింగేగౌడ్, ఎంపిటిసి ఓంకార్ స్వామి సీనియర్ నాయకులు డా. శివానంద్ ఆధ్వర్యంలో పంచాయతీ బూత్ కమిటి మెంబర్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎంపిటిసి శివకుమార్, లోకేష్, మాజీ ఉపసర్పంచ్ జయప్పలు పాల్గొన్నారు. గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ చేపట్టే కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు


మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

**గుంతకల్లు టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మద్దికెర మద్దమ్మ కుంటపై వెలసిన కలియుగదైవం శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు విజయప్రసాద్‌యాదవ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పుల్లికుంటలో ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**అమరాపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలో పుల్లకుంట గ్రామం నందు మంగళవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ఇదేమీ కర్మ మన రాష్ట్రానికి అనేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, టిడిపి మండల కనీ వ్నర్ గణేష్, శివరుద్రప్ప, కృష్ణమూర్తి, దాదాపీర్, జయకుమార్, రఘు, నవీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇదేమీ కర్మ పోస్టర్లను విడుదల చేశారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబునాయుడు ఇదేమీ కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారని.. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఆవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానలపై మిస్డ్ కాల్డ్ రూపంలో పార్టీకి మద్దతు తెలుపాలని వారు కోరారు.

## ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేర్చ వద్దు..


రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**తాడిపత్రి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** గిరిజనుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని ఎస్టీ కులంలోకి ఇతర కులాలను చేర్చడం తగదని, ఆంధ్ర ప్రదేశ్ ఎరుకుల సంక్షేమ సంఘం సత్యసాయి అధ్యక్షులు పెద్ద రంగయ్య అన్నారు. మంగళవారం తాడిమర్రిలో జరిగిన గిరిజనుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బోయ, బెంతో, ఒరియా జాతులను ఎస్టీ కులంలోకి చేర్చ వద్దని తద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాకే గంపన్న, అనంతపురం మాజీ డిప్యూటీ మేయర్‌లు మాట్లాడుతూ.. ప్రభుత్వం గిరిజనుల ఆవేదనను అర్థం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆలోచన చేయాలని కోరారు. జీవో నెంబర్ 52 ద్వారా విశ్రాంత ఐఎఎస్ అధికారి ఆనంద్‌కుమార్, ఈ కులాలను ఎస్టీల్లో చేర్చాలని నియమించారని, ఇందుకు విరుద్ధంగా ఎస్టీలంతా కలిసి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని రెవెన్యూ అధికారులకు తహాశీల్దారుకు వినతిపత్రం అందజేసి కలెక్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తమ వినతిపత్రం పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం చిన్నికృష్ణ, సిరిగం, వెంకటరమణ, కొమేరి శివపల్లి పెద్ద రంగయ్య, సాకే రమేష్, పలువురు కార్యకర్తలు, గిరిజనులు పాల్గొన్నారు.

## విజేతగా నిలిచిన గుత్తి మున్సిపల్ జట్టు


క్రికెట్ పోటీలను సిఐ ప్రారంభిస్తున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదినం పురస్కరించుకుని వైకాపా ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాప్రతినిధులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. స్థానిక ఎల్ఎం ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమాన్ని అర్బన్ సిఐ వెంకటరామిరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షిలు ప్రారంభించారు. మున్సిపల్‌కౌన్సిలర్ల జట్టు, రూరల్ ఎంపిటిసి, సర్పంచుల ప్రజాప్రతినిధుల నడుమ క్రికెట్ పోటీ జరిగింది. ఇలాంటి పోటీలు ప్రజాప్రతినిధులకు ఆటవిడుపుగా వుంటుందని వక్తలు పేర్కొన్నారు. తొలుత బ్యాటింగ్ చేసిన మున్సిపల్ జట్టు 122 పరుగులు చేయగా తదుపరి బ్యాటింగ్ చేసిన గ్రామీణ ప్రజాప్రతినిధుల జట్టుకేవలం 89పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో విజేతగా నిలిచిన మున్సిపల్ జట్టుకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కార్యదర్శులు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సివి రంగారెడ్డి, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ మల్లయ్యయాదవ్, దస్తగిరి, రంగయ్య, పాల్గొన్నారు.

## కార్మికుల అరియర్స్ చెల్లించాలి


కార్మికులు ధర్నా చేస్తున్న దశ్యం

**గుత్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజారవాణా సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు రావాల్సిన అరియర్స్ బకాయిలు చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక డిపో ఎదుట మంగళవారం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ అరియర్స్ చెల్లించాలని, లీవ్ ఎన్‌టాచ్‌మెంట్‌తో పాటు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు, హుసేన్, గంగేశ్వర్, టికె రాముడు, వాసులు, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 21ని ప్రజావంచన దినంగా పాటించాలి

### -సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జగదీష్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

**గుంతకల్లు టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా ప్రజలను వంచించిన రోజుగా డిసెంబర్ 21ని ప్రజావంచన దినంగా పాటించాలని సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జగదీష్ పిలుపునిచ్చారు. ఐదేళ్ల క్రితం ప్రతిపక్ష నేతగా జగన్ అనంతపురం జిల్లా రాప్తాదులో డిసెంబర్ 21న ప్రజాసంకల్పయాత్ర నిర్వహించి హంద్రీనీవా ద్వారా 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామి ఇచ్చి తుంగలో తొక్కారని హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి 5 వేల క్యూసెక్కుల నీరు అందిస్తామన్నారు. అలాగే నంద్యాల నుండి జీడిపల్లి వరకు అదనంగా మరొక సమాంతర కాలువ ఏర్పాటు చేసిన నీటి సామర్థ్యాన్ని మరో 10 వేల క్యూసెక్కులకు పెంచుతామని హామి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే వైసిపి పాలన మూడున్నర ఏళ్లు గడిచినా హామీల ఊసే ఎత్తకపోవడం సిగ్గుచేటన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు ఆయన నెరవేర్చలేదన్నారు. దీంతో నేడు నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపడతామని ఆయన తెలిపారు. డిసెంబర్ 26ను సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 1925లో పార్టీ ఆవిర్భవించిందని డిసెంబర్ 26కు 98 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నారు. అనంతపురంలో వెయ్యి మందితో కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ ఐక్యత, లౌకిక సూత్రాల పరిరక్షణ కోసం పార్టీ కృషి చేస్తోందని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, పట్టణ కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రాముదాయల్, సహాయ కార్యదర్శి రామాంజినేయులుయాదవ్, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సిఐకి వినతి


సిఐకి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేతో పాటు డిప్యూటి సిఎంను సోషల్ మీడియాలో ఈ నెల 17వతేదీన ఇష్టానుసారంగా దుర్భాషలాడాడని వైసిపి నాయకులు ఆగ్రహించి ఇంటిలోకి దూరి దాదాపు 13 మంది సాదిక్‌పై దాడి చేసి గాయపరిచారని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ సిబ్లి సిఐ సుబ్బరాయుడుకు ఫిర్యాదు చేశారు. సొంత పార్టీ కార్యకర్త న్యాయం జరగకపోవడంతో ప్రశ్నించినందుకు ఏకంగా మహిళని కూడా చూడకుండా పక్కకు తోసి యువకునిపై దాడి చేయడం బాధాకరమని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లిం మైనార్టీపై 47 మందిపై దాడులు జరిగాయని, ఏకంగా ముస్లిం మైనార్టీ పరిరక్షణ సమితి సభ్యుడిపై జరగడం బాధాకరమన్నారు. అలాగే వెంటనే దాడి చేసిన శంకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సిఐకు ఫిర్యాదు చేయడంతో వారి ఫిర్యాదు మేరకు సిఐ సుబ్బరాయుడు శంకర్‌రెడ్డితో పాటు మరో 13 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారితో పాటు టిడిపి నాయకులు ఉమర్‌ఖాన్, మల్లాపల్లి ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణానికి భూములు తీసుకున్న రైతులకు నష్టపరిహారం అందిస్తాం

### -గ్రామసభలో ఆర్డీఓ భాగ్యరేఖ


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ భాగ్యరేఖ

**గోరంట్ల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణం కోసం భూములు తీసుకున్న రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందిస్తామని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ తెలిపారు. మంగళవారం మండలంలోని వానవోలు గ్రామంలో తహాశీల్దార్ రంగనాయకులు అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సర్పంచు శ్రీరాములు, ఉపసర్పంచు బుల్లెట్ బాబు, విఆర్ఓ పెద్దన్న, ఎజిఎస్ వేదవతి, రైతులు హాజరయ్యారు. అదేవిధంగా మేము వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూములు గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెళితే తాము జీవనాధారం కోల్పొతామని తమకు ఎకరాకు 35 లక్షల పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్‌చేశారు. అయితే నష్టపరిహారం ఎంత ఇవ్వాలన్నది తమ పరిధిలో లేదని గ్రామసభ నిర్వహించి రైతుల డిమాండ్లతో పాటు ఇక్కడ వున్న పరిస్థితులను భూముల జాబితాను జిల్లా అధికారుల దృష్టికి ప్రతిపాదించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అలాగే 21వతేదీ బుధవారం గోనివారిపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలోని రైతులు కొండాపురం గ్రామసచివాలయంలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 22న మరేడ్డిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని రైతులకు పుల్లేరు గ్రామ సచివాలయంలో, 23న బూదిలి రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులకు పొదిల సచివాలయంలో గ్రామసభలు నిర్వహించి రైతుల జాబితాను సిద్ధం చేస్తామని ఆమె తెలిపారు.

## గుండెపోటుతో సన్నకారు రైతు మృతి


మృతి చెందిన షియాబుద్దీన్

**కొత్తచెరువు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తచెరువులోని పెద్దమసీదు వీధిలో నివాసముంటున్న సన్నకారు రైతు షియాబుద్దీన్(46) గుండెపోటుతో హఠన్మరణం చెందారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన స్వగృహంలోనే ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం 108 వాహనంలో తరలించారు. కాగా ఆసుపత్రి చేరుకునే సమయానికి ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలియజేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సన్నకారు రైతుగా జీవనం చేసుకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటున్న ఆయన మృతి ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత


బహుమతులు అందజేస్తున్న ఎంపిడిఓ, మండల కన్వీనర్, జడ్పిటిసి

**కనగానపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జడ్పి హైస్కూల్, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యార్థిని, విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విన్నర్స్, రన్నర్స్‌కు ఎంపిడిఓ లక్ష్మినారాయణ, వైసీపీ మండలకన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి, జడ్పిటిసి గౌని మారుతి ప్రసాద్ చేతులు మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికిరణ్, జడ్పి హైస్కూల్ లక్ష్మిదేవి, కెజిబివి ఎస్ఓ రమాదేవి, పిఈటిలు రమేష్, మాధవరాజు, వైసీపీ నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్కేయూ అంతర్ కళాశాల క్రికెట్ టోర్నమెంట్ సెమిస్‌కు శ్రీనివాస జట్టు ఎంపిక


క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

**ధర్మవరం క్రైం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ అంతర కళాశాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శ్రీనివాస డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో పివికెకె డిగ్రీ కళాశాలపై 60 పరుగుల తేడాతో విజయం సాధించారు. వీరిలో సి.అమరేష్ 65 పరుగులు కె.నవీన్ 55 పరుగులు, బి.భార్గవ్ 49 పరుగులు సాధించి విజయవంలో కీలక పాత్ర వహించారు. అలాగే బుధవారం జరగబోయే సెమి ఫైనల్‌లో ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలతో తలపడనున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.ముసలిరెడ్డి జట్టు విద్యార్థులను అభినందించారు.

## వృత్తితో పాటు దైవభక్తి జీవితంలో ఒకభాగం - సిఐ మన్సూరుద్దీన్



అలధారులకు అన్నదానం చేస్తున్న సిఐ, ఎస్ఐ తదితరులు

బత్తలపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త : ప్రతి వ్యక్తికి తాను చేసే వృత్తితో పాటు దైవభక్తి ఒక భాగమని సిఐ మన్సూరుద్దీన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ చేసిన వారికి ఎస్ఐ శ్రీహర్ష ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిఐ మాట్లాడుతూ భక్తి అనేది జీవితంలో ఒక భాగంగా వుండాలన్నారు. ప్రతి వ్యక్తికి తల్లిదండ్రులు ఎంత ముఖ్యమో దేవుడు కూడా అంతేనన్నారు. అనంతరం మాలధారులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలను గురుస్వామి శెట్టెప్పస్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్ పేజీ తెలుగు 2023 క్యాలెండర్ భలే బాగు..!

-రూపొందించిన ప్రధానోపాధ్యాయుడు బండారు నారాయణస్వామి




సింగల్ పేజీ 2023 తెలుగు వార్షిక క్యాలెండర్ దృశ్యం



హావళిగి ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎం బండారు నారాయణస్వామి

ఉరవకొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త : వివిధ సంస్థలతులలో వివిధ రకాలైన క్యాలెండర్లు అందుబాటులో ఉన్నప్పటికీ ఒక ప్రధానోపాధ్యాయుడు వినూత్న ఆలోచనతో తయారు చేసిన సింగిల్ పేజీ 2023 వార్షిక క్యాలెండర్ అందరిని ఆకట్టుకుంటోంది. ఉరవకొండ పట్టణానికి చెందిన ప్రస్తుతం విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలోని ఎంపీపీఎస్‌లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న బండారు నారాయణస్వామి తన వినూత్న ఆలోచనతో పోస్టుకార్డు సైజులో తెలుగు అక్షరాలతో సింగిల్ పేజీ క్యాలెండర్‌ను రూపొందించి అందరి అభినందనలు అందుకుంటున్నారు. ఈ క్యాలెండర్‌లో నెలలు, తేదీలు పట్టికను 12 భాగాలుగా విభజించి అందులో నెలలకు 7 కాలంలను కేటాయించి వాటికి ఎదురుగా తేదీలను పొందుపరుచడం విశేషం. పట్టికలోని మొదటి కాలంలో జనవరి, అక్టోబర్ నెలలను, రెండవ కాలంలో మే నెలను, మూడవ కాలంలో ఆగష్టు నెలను, నాల్గవ కాలంలో ఫిబ్రవరి, మార్చి, నవంబర్ నెలలను, ఐదవ కాలంలో జూన్ నెలను, ఆరవ కాలంలో సెప్టెంబర్, డిజెంబర్ నెలలను, ఏడవ కాలంలో ఏప్రిల్, జూలై నెలలను విభజించి అందరికీ అర్థమయ్యే సులభమైన పద్ధతిలో క్యాలెండర్‌ను తయారు చేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ప్రతి ఏడాది ఈ తరహాలో సింగిల్ పేజీ క్యాలెండర్‌ను తయారు చేయడం తనకు హాబీ అని పేర్కొన్నారు.

## ఆపోక్ రాష్ట్ర డైరెక్టర్ కొత్త శ్రీనివాసులును పరామర్శించిన వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి



కొత్త శ్రీనివాసులును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి

ఉరవకొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త : కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆపోక్ రాష్ట్ర డైరెక్టర్ కొత్త శ్రీనివాసులును మంగళవారం పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి పరామర్శించారు. కర్నాటక రాష్ట్రం బెంగళూరులో 3 నెలలపాటు చికిత్స చేయించుకున్న కొత్త శ్రీనివాసులు ఈనెల మొదటి వారంలో స్వగ్రామం ఉరవకొండకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన సాయంత్రం శివరామిరెడ్డి కాలనీలోగల కొత్త శ్రీనివాసులు ఇంటివెళ్లి ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. వైద్యుల సలహాలను పాటిస్తూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఆయన వెంట విడపనకల్లు మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, విశ్రాంత ప్రభుత్వ అధ్యాపకులు కొండారెడ్డి తదితరులు ఉన్నారు.

## 23న జరిగే జాతీయ రైతు దినోత్సవాన్ని జయప్రదం చేయండి

-జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

ఉరవకొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త : ఈనెల 23వ తేదీన ఉరవకొండలో జరిగే జాతీయ రైతు దినోత్సవానికి అందరూ హాజరై జయప్రదం చేయాలని జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ కోరారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఉదయం 9.30 గంటలకు బళ్లారి బైపాస్ రోడ్డు నుండి టవర్ క్లాక్ గుండా తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంకు ర్యాలీ జరుగుతుందన్నారు. 11 గంటలకు వ్యవసాయ ఉత్తమ రైతు, ఉత్తమ శాస్త్రవేత్త, ఉత్తమ విలేఖరి, ఉత్తమ యు ట్యూబ్ ఛానల్, ఉత్తమ వాట్సప్ అడ్మిన్, ఉత్తమ మాసపత్రిక అవార్డులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. రైతు కుటుంబాల ఆరోగ్యం కోసం ఎల్.వి.ప్రసాద్ కంటి వైద్య ఆసుపత్రి, కిమ్స్ సవేరా ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, విశ్రాంత నిరుపేద రైతులకు వస్త్రదాన వితరణ, రైతు విశిష్టతపై వ్యాసం రాసిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఫౌండేషన్‌చే చేయూత కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

## జగనన్న క్రీడా సంబరాల పోటీల్లో అంబేద్కర్ గురుకులం విద్యార్థినుల ప్రతిభ

-వివిధ విభాగాల్లో విన్నర్స్‌గా నిలిచిన విద్యార్థినులు



ప్రతిభ కనబర్చిన విద్యార్థినులతో వైస్ ప్రిన్సిపాల్ సుచరిత, తల్లిదండ్రుల కమిటీ చైర్మెన్ రాజేష్, పీఈటీ మీనా తదితరులు

ఉరవకొండ, డిసెంబర్ 20 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జగనన్న క్రీడా సంబరాల పోటీల్లో అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని గురుకులం వైస్ ప్రిన్సిపాల్ సుచరిత, తల్లిదండ్రుల కమిటీ చైర్మెన్ రాజేష్, కమిటీ సభ్యుడు గుర్రం రామాంజినేయులు, పీఈటీ మీనా తెలిపారు. 100 మీటర్ల పరుగు పందెంలో పవిత్ర మొదటి స్థానంలో నిలువగా నాగ శిరీష రెండవ స్థానంలో నిలిచిందన్నారు. లాంగ్ జంప్ పోటీల్లో జయశ్రీ మొదటి స్థానంలో నిలువగా పవిత్ర రెండవ స్థానంలో నిలిచిందన్నారు. కబడ్డీ పోటీల్లో పాల్గొన్న వైశాలి, ఉషశ్రీ, లక్ష్మి, పవిత్ర, ఎలీషా, చరిత, హేమలత, పవిత్ర, వెన్నెల, దీక్షిత, సుచిత్ర, తేజశ్రీల జట్టు విజేతగా నిలిచిందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను వారు అభినందించారు. విద్యతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ భవిశత్తుకు బంగారు బాట వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని భారతి, సెక్యూరిటీ సూపర్‌వైజర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## గేట్స్‌లో పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గుతి , డిసెంబర్ 20 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినం పురస్కరించుకుని రక్తదాతల వివరాలతో కూడిన వెబ్‌సైట్ పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో వైఎస్ఆర్‌సిపి సోషియల్ మీడియా విభాగం ఆధ్వర్యంలో కళాశాల చైర్మన్ రఘునాథరెడ్డి, రాయలసీమ విమోచన సమితి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డిలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తం అవసరమైన వారు దాతల వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో వుంటాయని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరేంద్రరెడ్డి, పరిశీలకులు భాస్కర్‌రెడ్డి, కో కన్వీనర్ నాని, చంద్రశేఖర్‌రెడ్డి, భార్గవరాయల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు నర్సింగ్‌హోంల ఆగడాలను అరికట్టాలి

-చర్చావేదికలో వక్తలు డిమాండ్



చర్చావేదికలో మాట్లాడుతున్న తారకేష్

గుంతకల్లు టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త : పట్టణంలో కొన్ని ప్రైవేటు నర్సింగ్ హోంలు చేస్తున్న ఆగడాలను అరికట్టాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసి కార్యాలయంలో పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్ల నిర్లక్ష్యం - ప్రైవేటు నర్సింగ్‌హోంల దోపిడీపై చర్చావేదిక నిర్వహించారు. ఐఎఫ్‌టియు డివిజన్ కమిటీ కార్యదర్శి చిన్నా అధ్యక్షత వహించారు. ఈ కార్య క్రమంలో పౌరప్రగతిశీల సంఘం కార్యదర్శి తారకేష్, సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసి గుంతకల్లు డివిజన్ కార్యదర్శి బి.సురేష్, సిపిఎం మండల కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, ఒపిడిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, పౌరహక్కుల సంఘం జిల్లా కార్యదర్శి ఆదినారాయణలు మాట్లాడారు. ప్రైవేటు నర్సింగ్‌హోంల ఆగడాలను ప్రశ్నిస్తే మాఫియా పద్ధతిలో బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఇష్టానుసారంగా రకరకాల పరీక్షల పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలోని వైద్యులు పూర్తి నిర్లక్ష్య దోరణితో వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ప్రభుత్వ వైద్యులుగా చెలామణి అవుతూ లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు క్లీనిక్‌లు నడుపుతున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వాసుపత్రిలో అన్ని సౌకర్యాలు వున్నా ప్రైవేటు నర్సింగ్‌హోంలతో కుమ్మక్కై ఆపరేషన్లు బయట జరిగేవిధంగా ప్రోత్సహిస్తున్నారన్నారు. పౌరసమాజం నుండి ప్రజలు ఎదురుతిరిగి ఇలాంటి వారిని నిలదీయాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ వైద్యుడు రామాంజినేయులు నిర్లక్ష్యంతో మృతి చెందిన విద్యార్థి ముదీనాబేగం కుటుంబానికి ప్రభుత్వం ఆదుకుని ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం కార్యదర్శి జిలాన్, సంచారజాతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాలు, ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ముస్లిం హక్కుల సంఘం కార్యదర్శి ఆరీఫ్, నాయకులు ఆశాబీ, శ్రీరాములు, రంగస్వామి, రామాంజి, బాష, షెక్షావలి, పాల్గొన్నారు.

## ఒక్క అవకాశంతో నరకం అనుభవించాం...

మరో అవకాశం కల్పిస్తే మరింత నరకమే...
ముఖ్యమంత్రిగా చంద్రన్నకు అవకాశం కల్పించండి...
- టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్



" ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి " కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్

గుంతకల్లు, డిసెంబర్ 20 ప్రభాతవార్త : ఒక్క అవకాశం కల్పించిన తీరులో రాష్ట్రంలో జగన్‌రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వంలో రాక్షసపాలనతో ఓ శాపంగా నరకం అనుభవించావున్న సంఘటనలు కోకొల్లలుగా రుజువులున్నాయని, మరో అవకాశం కల్పిస్తే మరింత దయనీయమైన నరకాన్ని చవిచూడాల్సి వస్తుందన్న సత్యాన్ని విస్మరించరాదని, ప్రతి ఒక్కరూ అప్రమత్తమై ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు అవకాశం కల్పిస్తే రాష్ట్రం అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమంతో సర్వతో ముఖాభివృద్ధికి దోహదకారిగా ఉంటుందని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర కమిటీ ఆదేశాలతో అధినేత చంద్రబాబు ఉత్తర్వుల మేరకు చేపట్టిన " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన నేతృత్వంలో పట్టణ, మండల శ్రేణుల కార్యకర్తలతో మండల పరిధిలోని కొంగనపల్లి, శంకరబండ తదితర గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు చేరుకుని " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " అన్న కరపత్రాల పంపిణీతో జగన్‌రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వ పాలనలో గత మూడున్నరేళ్లుగా రాక్షసపాలన సాగుతున్న తీరులో అవినీతి, అక్రమాలు, ఆక్రమణలు, దోపిడీలపై క్షుణ్ణంగా వివరిస్తూ ప్రజలు జాగృతం కావాలని హితవుగా చైతన్యవంతం చేస్తూ వారివారి కుటుంబాల యోగక్షేమాలను తెలుసుకుంటూ సమస్యల వివరాలను సేకరించారు. ఒక్క అవకాశంగా వైకాపా ప్రభుత్వం పనితీరులోని బాదుడే బాధుడు వద్దు... సంక్షేమంతో కూడిన అభివృద్ధిగా పాలన అందించే టిడిపి ప్రభుత్వంను స్వాగతించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ముద్దు...గా రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఓట్లను వేసి రాక్షసపాలనకు చరమగీతం పాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబును స్వాగతించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఆయన పర్యటన పట్ల ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్థులు పెద్దఎత్తున సమీకరణతో స్వాగతిస్తూ అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, మండల శ్రేణులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంస్థ విభాగాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాచర్ల ఘటనపై ఎస్‌పికి ఫిర్యాదు చేసిన తెదేపా నాయకులు

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి: పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డిని హతమార్చడమే లక్ష్యంగా సాగిన వైకాపా రౌడీమూకల ఘటనపై ప్రజా స్వామ్యవ్యవస్థపై జరిగిన దాడిగా పరిగణించాలని కోరుతూ తెదేపా నాయకులు శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీసత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ ప్రధనా కార్యదర్శి అంబిక లక్ష్మినారాయణ, హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, తెదేపా వాల్మీకి సాధికారత జిల్లా అధ్యక్షులు బి.రామాంజినేయులు తదితరులు అడిషనల్ ఎస్‌పిని కలసి మాచర్ల ఘటనపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## రోజురోజుకు పెరుగుతున్న హఠాన్మరణాలు

-నీరు,ఆహార పదార్థాలపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ -మారుతున్న జీవన శైలితో ముంచుకొస్తున్న ముప్పు -పోస్టుకోవిడ్ ఎఫెక్ట్ కూడా ఒక కారణమా..? -20 రోజుల వ్యవధిలో 15 మందికిపైగా మృతి -హృద్రోగ నిపుణులు లేక మృత్యువొడిలోకి జారుకుంటున్న వైనం.....



డాక్టర్ లక్ష్మినరసింహారెడ్డి, కార్డియాలజిస్ట్

కొత్తచెరువు, డిసెంబర్ 20, ప్రభాతవార్త

రోజురోజుకు పెరుగుతున్న హఠాన్మరణాలు ప్రజల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. క్షణ క్రింత వరకు కుటుంబ సభ్యులతో, స్నేహితులతో బాగా మాట్లాడుతూ, ఉల్లాసంగా ఆనందంగా గడుపుతున్న వ్యక్తులు ఒక్కసారిగా కుప్పకూలి క్షణాల వ్యవధిలోనే మృత్యు ఒడిలోకి జారుకుంటుండడం విస్మయం కలిగిస్తోంది. ముఖ్యంగా మారుతున్న జీవన శైలి, అర్హత లేని డాక్టర్లు ఇస్తున్న స్టెరాయిడ్స్ ఒక ప్రధాన కారణమై ఆయుష్షు రేఖను తగ్గిస్తున్నట్లు వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. నేటి జీవన పరిస్థితులలో ఆహార నియమాలు సరిగా లేకపోవడం, శరీర వ్యాయామం లేకపోవడం కూడా ఆరోగ్య క్షీణతకు దారితీస్తూ ఈ అకాల మరణాలకు కారణభూతమౌతున్నట్లు తెలుస్తున్నది. అదే విధంగా పోస్టు కోవిడ్ కూడా ఒక కారణంగా పరిణమించడంతోనే ఈ పరిస్థితి నెలకొన్నట్లు ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొంత మంది కోవిడ్ వైరస్ యొక్క ప్రభావం అంటుండగా మరికొంత మంది వ్యాక్సిన్ వేయించుకోవడం కారణంగానే ఈ పరిస్థితి దాపురించి నట్లు ప్రచారం సాగిస్తున్నారు. కాగా, నేటి జీవన పరిస్థితులలో అనుమతులు లేని ఫిల్టర్ వాటర్ ప్లాంట్లు, ఫాస్ట్‌ఫుట్ సెంటర్లు, చికెన్ కబాబ్ బండ్లు, బేకరీలు తదితర చోట్ల వాడుతున్న నూనెలు, రంగులు, రుచి రావడానికి వాడే టెస్టింగ్ సాల్ట్, ఎసెన్స్, మగ్గిపోయిన ఆహార పదార్థాలను తిరిగి రీ ప్రాసెసింగ్ చేస్తుండడం కూడా ఇందుకు దోహదపడుతున్నదనడంలో ఎలాంటి సందేహం లేదు. వీటిపై పర్యవేక్షణ నిర్వహించాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో ఆయా వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారు తమకు తోచిన రీతిలో ఆహార పదార్థాలను విషతుల్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది. దీనిపై పర్యవేక్షించాల్సిన సంబంధిత ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది సీతకన్ను వహిస్తుండడంతో ప్రజల ఆరోగ్యం గాడితప్పుతోంది. ముఖ్యంగా పండించే పంటలు సైతం రసాయనాలతో విషతుల్యం అవుతుండడంతో ప్రజలు ఏది తినాలో... ఏది తినకూడదో దిక్కు తోచని అయోమయ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రమైన కొత్తచెరువులో ఇటీవల కాలంలో కొద్ది రోజుల వ్యవధిలోనే దాదాపు 15 మంది దాకా నడివయస్సు వ్యక్తులు గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృత్యువాత పడడం చూస్తే పరిస్థితి ఎలా ఉందో అర్థమౌతుంది. అలాగే ఆర్ఎంపి డాక్టర్ల పేరుతో త్వరగా ఉపశమనం లభించేందుకు ప్రజలకు ఇష్టానుసారం స్టెరాయిడ్స్ ఇస్తుండడం కారణంగా కూడా ఇటువంటి మరణాలు సంబవిస్తున్నట్లు వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. కేవలం ప్రథమ చికిత్స నిర్వహించాల్సిన ఆర్.ఎం.పి డాక్టర్లు సూది మందులు, ఇష్టానుసారం మాత్రలను సిఫార్సు చేస్తుండడం, మెడికల్ స్టోర్ల యందు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే రోగం పేరు చెప్పి ఔషధాలు వాడుతుండడం కూడా ప్రజారోగ్యంపై పెను ముప్పుగా మారినట్లు విమర్శలు వ్యక్తమౌతున్నాయి. మండల కేంద్రమైన కొత్తచెరువులో మంగళవారం షియాబుద్దీన్(45) అనే వ్యక్తి మృతి చెందగా, ఇర్షాద్ అనే మరో యువకుడి సైతం గుండెపోటు రావడంతో వెంటనే శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకెళ్ళడంతో ప్రాణగండం తప్పింది. గత 10 రోజుల వ్యవధిలో టి.వి.మెకానిక్ దాదాపీర్ (41), బేల్దారి నారాయణ స్వామి, మీసేవ నిర్వాహకుడు పేట రామ్మోహన్, తలమర్లకు చెందిన హనుమంతరెడ్డి, దంట్లపల్లికి చెందిన రంగారెడ్డి, రంగారెడ్డిగారి నరసింహారెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు నడి వయస్సు వ్యక్తులు గుండెపోటుతో ఒక్కసారిగా మృత్యువాత పడడం గమనార్హం. కాగా మండల కేంద్రమైన కొత్తచెరువులోని ప్రభుత్వ ఆసుపత్రిని సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేసినప్పటికీ ఇక్కడ గుండెవైద్య నిపుణులు లేకపోవడంతో పాటు, హృద్రోగానికి సంబంధించిన సరైన పరికరాలు, సౌకర్యాలు కానీ లేని కారణంగా అత్యవసర పరిస్థితుల్లో తగిన ప్రథమ చికిత్సలు సైతం అందించలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హఠాన్మరణాలను నివారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

### నాణ్యమైన జీవన విధానం ముఖ్యం

-డాక్టర్ లక్ష్మినరసింహారెడ్డి, ప్రముఖ కార్డియాలజిస్ట్

"మారుతున్న ఆధునిక కాలంలో నాణ్యమైన జీవన విధానంతోనే హృద్రోగాలను అదుపు చేయగలం. ముఖ్యంగా మద్యపానం, ధూమపానంతో పాటు ఆహార నియమాలు పాటించకపోవడం కూడా గుండెపోటుకు దారితీస్తుంది. గాలి, ఆహారం, నీరు మనిషి ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపుతాయి. అనారోగ్య పరిస్థితులు ఎదురైనప్పుడు క్వాలిఫైడ్ డాక్టర్ దగ్గరకు వెళ్ళకుండా ఇష్టానుసారం స్టెరాయిడ్స్ వాడడం కూడా ప్రాణాంతకంగా మారుతోంది. కార్బోహైడ్రెడ్స్ ఎక్కువగా తీసుకోకుండా ఫైబర్‌తో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా కూడా హృద్రోగ సమస్యలు నివారించవచ్చు. అలాగే అందుబాటులో అత్యాధునిక వైద్య సౌకర్యాలు లేకపోవడం కూడా శాపంగా పరిణమిస్తోంది. ముఖ్యంగా ప్రజలు శారీరక శ్రమ ఉండేలా చూసుకోవడంతో పాటు సరైన నిద్ర, ఆహారం కూడా తప్పనిసరిగా తమ జీవనంలో ఒక భాగంగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది."

## అసిస్టెంట్ ఎఎంఓగా అబ్దుల్‌మాలిక్ ఎంపికపై రుటా హర్షం

కొత్తచెరువు, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఈ నెల 19న శ్రీ సత్యసాయి జిఅల్ల కలెక్టర్ బసంత్‌కుమార్, విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమగ్రశిక్ష సెక్టోరియల్‌మరియు అసిస్టెంట్ సెక్టోరియల్ అధికారుల ఇంటర్వ్యూలలో అనంతపురం ఉర్దూ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.అబ్దుల్ మాలిక్ అసిస్టెంట్ ఎఎంఓ(ఉర్దూ)గా ఎంపిక కావడం పట్ల రుటా హర్షం వ్యక్తం చేసింది. కొత్తజిల్లాకు ప్రథమ అసిస్టెంట్ ఎఎంఓగా ఎంపిక కావడం శుభపరిణామంగా అభివర్ణించారు. ఈయన గత 25 సంవత్సరాల నుండి ఉపాధ్యాయుడిగా సేవలు అందిస్తూ ఉర్దూ విద్యాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది విద్యారంగంలో మంచి సేవలు అందించారు. ఎస్‌సి ఆర్‌టి అకాడమిక్ పాఠ్యపుస్తకాలను ఇంగ్లీష్ భాష నుండి ఉర్దూభాషలోకి అనువాదం చేశారు. భారత ప్రభుత్వం నుండి సౌదీ అరేబియాలో హజ్ యాత్రికులకు రెండు సార్లు హజ్‌వాలంటీర్‌గా సేవలు అందించినట్లు తెలియజేశారు. 2019లో ఆంధ్రప్రదేశ్ ఉర్దూఅకాడమీ తరపున రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. స్టేట్ రీసోర్స్ పర్సన్‌గా కూడా సేవలు అందించారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలో ఉర్దూ పాఠశాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఉర్దూ విద్యను, ఉర్దూ పాఠశాలలను ఉపాధ్యాయులు సరైన మార్గంలో తీసుకువస్తారని ఆయన తెలియజేశారు. ఉర్దూభాష పట్ల ఆయనకు ఎంతో గౌరవం ఉందని, ఆయన తండ్రి కూడా ఉర్ద్వూ ఉపాధ్యాయుగా పని చేశారని, గుర్తు చేశారు. ఆయన మార్గంలోనే తాను నడుస్తున్నట్లు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో రుటా నాయకులు ఎం.అబ్దుల్ రషీద్, మహమ్మద్ అష్పాఖ్, ఎస్.అబ్దుల్‌వాజీద్, ఫైరోజ్ అహ్మద్, నజీబ్ అహ్మద్, చాంద్‌బాషా, రఫీక్, ఫజులుల్ రెహమాన్, ఖలీలుల్లాలు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్ల విధులలో అలసత్వం తగదు...

- మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న



పన్నుల వసూళ్ల విధుల్లో సిబ్బంది తీరులో అలసత్వం తగదంటూ హెచ్చరిస్తున్న మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న తదితరులు.

గుంతకల్లు, డిసెంబర్ 20 ప్రభాతవార్త : గుంతకల్లు పురపాలక సంఘం పట్టణ పరిధిలో గల నివాసిత యాజమాన్యం నుండి ఆయా పన్నుల వసూళ్ల విధినిర్వహణ భాధ్యతలలో అలసత్వం తగదని మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న తనదైనశైలిలో సుతిమెత్తగా హెచ్చరికలతో హుకుం జారీ చేశారు. మంగళవారం స్థానిక కార్యాలయం ఆవరణలో మున్సిపల్ నాన్ పిహెచ్ వర్కర్స్‌తో సమీక్షిస్తూ వారి మస్టర్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగ విధినిర్వహణ భాధ్యతలలో అలసత్వం తీరు తగదని హెచ్చరిస్తూనే పన్నుల వసూళ్లలో ఆయా నివాసిత యజమానులను వారి వారి ఆస్థి, కొళాయి పన్నులను సకాలంలో చెల్లించే చర్యలుగా చైతన్యం తీసుకురావాలన్నారు. పట్టణ అభివృద్ధి పట్ల ప్రజల సహకారం ఎంతో ఆవశ్యకత ఉందన్న కాంక్షగా ప్రస్తుతం పన్నుల బకాయిలుగా ఉన్న వారి నుండి వసూళ్లకు ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ నాసిర్ హుస్సేన్, ఎఇ శ్రీకాంత్, ఆర్ఐ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నా ఊపిరి ఉన్నంత వరకు టిడిపిలోనే ఉంటా

- ప్రాణంపోయినా పార్టీ మారే ప్రసక్తేలేదు
- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త : నా ఊపిరి ఉన్నంత వరకు తెలుగుదేశంపార్టీలోనే ఉంటానని, పార్టీ మారే ప్రసక్తే లేదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఒక పత్రికలో పల్లె పార్టీ వీడి వేరే పార్టీలోకి మారుతున్నారని రాసిన కథనాన్ని తీవ్రంగా ఖండించారు. 27 యేళ్ళుగా తెలుగుదేశం పార్టీలోనే ఉండి అనేక పదువులు పొందానని, కన్నతల్లిలాంటి పార్టీని వీడే ప్రసక్తే లేదన్నారు. మా అధినాయకుడు చంద్రబాబు నాయుడు తనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, పార్టీ కోసం మరింత కష్టపడాలని సూచించారన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను అండగా నిలుస్తున్నానని, తనకు నియోజకవర్గంలో ఉన్న సంబంధాలు చూసి ఓర్వలేక వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. తానేంటో నియోజకవర్గంలో ప్రజలకు, తెదేపానాయకులు, కార్యకర్తలకు బాగా తెలుసన్నారు. నిత్యం తాను ప్రజల్లో ఉంటున్నానని, దీంతో వైసిపి నాయకులకు భయం పుట్టుకుందన్నారు. ఎవరెన్ని కథనాలు రాసినా ప్రజలు నమ్మరని, వచ్చే ఎన్నికలో తనతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా గెలుపు ఖాయమని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు.

## జననేత జన్మదినం

- నల్లమాడలో నేడు మెగా వైద్య, రక్తదాన శిబిరం
- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

నల్లమాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి, జననేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుందామని అభిమానులు, పార్టీ శ్రేణులకు పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రరాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి, అభివృద్ధి, సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు. అహోరహరం మహానేత దివంగత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకోసం ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. జనం కోసం పరితపించే జననేత జగన్ అన్నారు. బుధవారం నల్లమాడ మండలంలో తన స్వగ్రామమైన నల్లసింగయ్యగారిపల్లి నందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు సర్వం సిద్ధం చేశామన్నారు. ఉదయం 09:00 గంటలకు జన్మదిన వేడుకల కేక్‌కటింగ్, 09:30 గంటలకు దుద్దుకుంట ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు నిర్వహించనున్న మెగా వైద్యశిబిరం ప్రారంభం, 10:00 గంటలకు ఆర్‌డిటి సంస్థ సహకారంతో మెగా వైద్యశిభిరం ప్రారంభిస్తామన్నారు. అదేరోజు సాయంత్రం 03:00 గంటలకు పుట్టపర్తి మండలం, పెడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 08వ తరగతి విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## తెదేపా మైనార్టి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బీడుపల్లి సుహేల్ అహ్మద్



సుహేల్ అహ్మద్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపిక చేస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), డిసెంబర్ 20, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బీడుపల్లి సుహేల్ అహమ్మద్‌ను నియమిస్తూ మంగళవారం పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు హిందూపురం పార్లమెంటరీ ఇన్‌చార్జ్ పార్థసారథి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సుహేల్ అహ్మద్ మాట్లాడుతూ, పార్టీకి అందిస్తున్న సేవలు గుర్తించి ఇంతటి బాధ్యతాయుతమైన పదవి అప్పగించినందుకు, అందుకు సహకరించిన ప్రతి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పటించినందుకు పార్టీ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలియజేశారు. క్షేత్రస్థాయి నుండి పార్టీ గెలుపుకోసం కృషి చేసి రాబోయే 2024లోపార్టీని తిరిగిగెలపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

